# రాజ్యాధికారం కోసం బీసీలు మౌనం వీడాలి



**వరంగల్ (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )**రాజ్యాధికారం కోసం బీసీలు మౌనం వీడి- పిడికిళ్ళు బిగించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు శుక్రవారం నాడు ఆయన వరంగల్ జిల్లా కేంద్రంలోని బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయం తమ్మెర భవన్ లో ఏర్పాటు చేసిన ఆ సంఘం జిల్లా సమితి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.... దేశంలోని 56% బీసీలు ఐక్యంగా ఉంటే రాజ్యాధికారం సాధించటం పెద్ద విషయం కాదని, 92 శాతానికి పైగా ఉన్నబీసీలు ఎస్సీలు, ఎస్టీలు మైనారిటీలు ఐక్యమైతే తమ అధికారం పోతుందని అగ్రవర్ణాల వారు కులం పేరుతో మతం పేరుతో విడగొట్టి వారు అధికారాన్ని అనుభవిస్తున్నారని, మన దేశంలో బీసీల జనాభా అధికంగా ఉంటుంది కాబట్టి ఎక్కువ జనాభా ఉన్నవాళ్లు ఎక్కడైనా బలవంతులుగా ఉంటారని కానీ ఒక్క మన భారత దేశంలోనే అధిక సంఖ్యలో ఉన్నవారు పాలితులు గానే ఉన్నారని అధిక సంఖ్యలో ఉన్నవారు రాజ్యాధికార గురించి ఆలోచన చేస్తే పిడికెడు మందితో రాజ్యాధికారం చేస్తున్న వారి పీఠాలు కదిలిపోతాయని మత%శీ%రంగు పులిమి కులం రంగు పులిమారని ఒక రంగుకు మరో రంగు కలవనీయకుండా ఎక్కువ కులం తక్కువ కులం అని విడగొట్టి ఎన్నాళ్ళైనా ఎన్నేళ్లయినా వారిని కలవకుండా జాగ్రత్త పడుతూ నిచ్చనమెట్ల లాంటి కుల వ్యవస్థను అత్యంత పకడ్బందీగా తయారు చేశారని ఆయన అన్నారు బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ రాజ్యాధికారం రావాలంటే బీసీలు ఎస్సీలు ఎస్టీలు మైనారిటీలు అలాగే అగ్రవర్ణాలలోని నిరుపేదలందరూ ఐక్య%శీ% కావాలని మనువాదం నుంచి బయటపడాలని పదవుల కోసం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పార్టీ మార్చే నాయకుల నుంచి బిసి వాదాన్ని కాపాడుకుందామని ఆయన అన్నారు బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమారస్వామి మాట్లాడుతూ.... సంఘ నిర్మాణం కోసం క్షేత్రస్థాయిలో కమిటీలు వేయాలని, ఈనెల 25న జిల్లా వ్యాప్తంగా మనుస్మృతి ప్రజలను దగ్ధం చేసి ప్రజా మధ్య ఉన్న కుల మత వైశాల్యాలను తొలగించేందుకు కృషి చేయాలని జనవరి మూడో తేదీన సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాలు నిర్వహించాలని సంక్రాంతి సందర్భంగా తెలంగాణ సాంప్రదాయ కళలు, ఆటల పోటీలు లాంటి కార్యక్రమాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు

సమావేశానికి బొట్ల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా..చీకటి ప్రకాష్ మోటం కుమారస్వామి పొన్నాల మైపాల్ నానబోయిన నరేష్,సువర్ణ,వనం సౌందర్య, ఇల్లందుల సాంబయ్య కొమ్మాల వెంకన్న ఆరెల్లి ప్రభాకర్ సందీప్ కే రమేష్ బోయిని టీ లక్ష్మి పాల్గొన్నారు

# విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు



**మన ప్రజా ప్రతినిధి కొండపాక :** మండల కేంద్రానికి చెందిన జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ స్కూల్ విద్యార్థులు సీఎం కప్ క్రీడా పోటీల్లో కో కో పోటీల్లో రెండవ స్థానాన్ని సాధించిన కొండపాక బాయ్స్ స్కూల్ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్, పిడి భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు మిత్రులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి ఎం భూలక్ష్మి, రమేష్, పిడి, విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

# లంబాడి హక్కుల పోరాట సమితిఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం

**మన ప్రజా ప్రతినిధి నల్గొండ జిల్లా** నల్లగొండ పట్టణం స్థానిక గిరిజన బాలురా కాలేజీ వసతి గృహం నందు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్ గారి అధ్యక్షా నా జరిగిన డ్రగ్స్ మత్తు పదార్థాలు మద్యపానంపై అవగాహన సదస్సుకి ముఖ్యఅతిథిగా




విచ్చేసిన ఏఎస్పీ రాములు నాయక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకునే విద్యార్థులు తెలిసి తెలియని వయసులో అలాగే మంచి భవిష్యత్తు కలిగిన విద్యార్థులు చెడువాట్లకు అలవాటై అలాగే డ్రగ్స్ మద్యపానాలకు అలవాటై వారి ఉజ్వల భవిష్యత్తును సర్వనాశనం చేసుకుంటున్నారు. ఇటువంటి చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా మంచిగా చదువుకొని మనం చదువుకునే పాఠశాలలకు గురువులకు మన మీద నమ్మకం పెట్టుకుని రాత్రి బోళ్లు కాయ కష్టం చేస్తూ బ్రతికే మన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని వచ్చి వారిని పదిమందిలో గౌరవంగా తలెత్తుకునేటట్టు చేయగలగాలి. తెలిసి తెలియని వయసులో లేనిపోని అపోహలకు పోయి లేనిపోని ఊహలకు పోయి ఎవరికోసమో మీరు మీ భవిష్యత్తులో అలాగే మీ తల్లిదండ్రుల కష్టాలను మీ గురువుల ఆశయాలను అమ్ము చేయకుండా చెడు వ్యసనాలకు అలవాటు కావద్దు అన్నారు నేటి బాలలే రేపటి పౌరులుగా మీరు ముందుకు వెళ్లాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు మేరకు సే నో డ్రగ్ విజయవంతంగా ఈ అవగాహన సదస్సును విద్యార్థులకు యువకులకు పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలోతెలియజేస్తున్నాము అని అన్నారు.విద్యార్థులు ఉన్నత చదువులు చదివి పై స్థాయి ఉద్యోగాలు చేయాలని ఆశిస్తున్నాను అని తెలిపారు.పోలీసు కళా బృందం కళాకారులచేత పాటలు పాడి డ్రగ్స్ మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు.

ఈ సమావేశంలో పాల్గొన్న ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ నాయక్, గిరిజన బాలుర వసతి గృహ అధికారులు రామకృష్ణ గారు, మహేష్ గారు, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీను, ప్రభుత్వ ఉపాధ్యాయులు మధు నాయక్, యాదగిరి, రమేష్ మరియు సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు....

# ఘనంగా అల్లం నారాయణ జన్మదిన వేడుకలు



**మనప్రజాప్రతినిధి/రాజన్నసిరిసిల్ల** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ జన్మదిన వేడుకలు వేములవాడ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, అధ్యక్షులు మహమ్మద్ రఫీ, భాస్కర్ రెడ్డి ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. అల్లం నారాయణ ఆయురారోగ్యాలతో విరాజిల్లుతూ జర్నలిస్టు సమాజానికి మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా రమేష్, కృష్ణారెడ్డి, గంగాధర్, రాజేందర్, హరీష్, ఫహాద్ పాషా,ముషాహిద్, జింక శ్రీధర్, బాలాజీ, నవీన్ ,జునైద్, బండి హరీష్, సోహెల్ లతోపాటు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# చెయ్యి చెయ్యి కలిపారు రోడ్డు నిర్మాణం చేపట్టారు

**-సొంతంగా రోడ్డు పనులు చేస్తున్న దుర్గం- సంపంగి పుట్టు గిరిజన ప్రజలు**



**మనప్రజాప్రతినిధి//అల్లూరి జిల్లా హుకుంపేట న్యూస్:**

హుకుంపేట మండలంలోని, దుర్గం పంచాయితీ,డీ సంపంగి పుట్టు పీవీటీజీ గిరిజనులు అందరూ కలిసి మట్టి రోడ్డు నిర్మణం- మరమ్మత్తు పనులు సొంతంగా నే చేసుకుంటున్నారు.ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన మాకు తారు రోడ్డు సౌకర్యం కల్పించడం లేదన్నారు.ఇటీవలి కాలంలో కురిసిన భారీ వర్షాలకు రోడ్లు అద్వాన్నంగా తయారయ్యాయి,తక్షణమే తారు రోడ్డు గ్రాంట్ చేయాలనీ ప్రభుత్వాన్ని, అధికారులను,ప్రజా ప్రతినిధులను ప్రజలు కోరు కుంటున్నారు. సరైన రోడ్డు సౌకర్యం లేకా పీఎం జన్‌బి మాన్ ఇల్లు నిర్మించడానికి ఇబ్బందులు పడుతున్నమని, అత్యవసర పరిస్థితి డెలివరీ సమయాల్లో అంబులెన్స్ రాకపోవడంతో.. డోలిలో గర్భిణి స్త్రీలను హాస్పిటల్ కు తరలిస్తున్నమని,500 జనాభా, కలిగిన సంపంగి పుట్టు,రణం కోట గిరిజన పీవీటీజీ గ్రామాలకు తారు రోడ్డు గ్రాంట్ చేయాలని కొర్ర కేశవరావు, గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శరవేగంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

**సర్వే ను పరిశీలించిన తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్**



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట డిసెంబర్ 13,**

మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని చందాయిపేట గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే శరవేగంగా కొనసాగుతుందని గ్రామ తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ తెలిపారు. శుక్రవారం చందాయిపేటలో గ్రామ కార్యదర్శి రాధా తో కలిసి ఇండ్ల సర్వే సర్వేయర్లు యాప్ ద్వారా సర్వే నిర్వహిస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని యాప్ లో ఏమైనా సమస్యలు ఏర్పడినట్లైతే సంబంధిత అధికారులను సంప్రదించి సమస్యలను నివృత్తి చేసుకొని ఇందిరమ్మ కమిటీలకు సమాచారం అందించి సర్వే నిర్వహించాలన్నారు. గ్రామం లో సొంతింటి కల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుపేదల్లో ఆశలు చిగురిస్తున్నాయన్నారు. సర్వే నిర్వహణకు వచ్చిన సర్వేయర్లకు ప్రజలు సంబంధిత పత్రాలు అందించి సహకరించాలన్నారు. క్షేత్రస్థాయిలో అసలైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామతాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్, పంచాయతీ కార్యదర్శి రాధా,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మొజామిల్, గ్రామ సినియర్ నాయకులు బైండ్ల శివరాజయ్యా, బాసరాజు, దండు మహేష్, సాయిబాబా, ఎరుకల రాజు, ఎరుకల బిక్షపతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు..

# సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**టి.టి.యు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కొండికొప్పుల రవి**




**మనప్రజాప్రతినిది//రాజన్నసిరిసిల్ల తేదీ,13 ,డిసెంబర్**

సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పే స్కేల్ ను వెంటనే ప్రకటించాలని టి.టి.యు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కొండికొప్పుల రవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శుక్రవారం రోజున సమగ్ర శిక్ష ఉద్యోగులు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి టి.టి.యు తెలంగాణ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ పక్షాన సంపూర్ణ మద్దతును తెలియజేశారు.ఈ సందర్భంగా కొండికొప్పుల రవి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు అయిన పే స్కేల్, జీవిత భీమా , హెల్త్ కార్డులు, సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులకు ఇతర ప్రభుత్వ మహిళా ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు ప్రభుత్వం వెంటనే ప్రకటించి వారి జీవితాలలో ఆనందాలు, వెలుగులు నింపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని వేతనంతో అత్యంత దుర్భర పరిస్థితులలో జీవనం గడుపుతున్నారని, వారికి పే స్కేల్ ప్రకటించి అందిస్తే వారు ఆనందంగా వారి వృత్తి నిర్వహణలో ప్రభుత్వానికి, ఇటు ఉపాధ్యాయులకు మధ్య వారధిగా ఉంటూ కార్యనిర్వహణలో అంకితభావంతో పాల్గొంటారని పేర్కొన్నారు.సమ్మె శిబిరాన్ని టి.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి తడుకల సురేష్, చిరంజీవి తదితరులు సందర్శించి సంపూర్ణ మద్దతును తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే ని పరిశీలించిన 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బైరి నాగమణి



**మనప్రజాప్రతినిధి//సిద్దిపేట,** తేదీ 13 డిసెంబర్ 2024 రోజున తెలంగాణ ప్రభుత్వంచే ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వే కార్యక్రమాన్ని ఇందిరమ్మ కమిటీలు ఆధ్వర్యంలో సిద్దిపేట మున్సిపల్ అధికారులచే కొనసాగించబడుతుందని అందరికీ తెలిసిన విషయమే. ఇట్టి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ తరఫున 17వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసిన బైరి నాగమణి గారు సర్వే జరుగుతున్న విధానాన్ని 17వ వార్డులో ఈరోజు పరిశీలించడం జరిగింది. అట్టి పరిశీలనలో మున్సిపల్ అధికారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కనీస సమాచారం లేకుండా వారి ఇష్టానుసారంగా స్థానిక బిజెపి నాయకులు కనుసన్నల్లో సర్వేను అడ్డదిడ్డంగా జరుగుతున్నట్టుగా గుర్తించడం జరిగింది. ఇది విషయంపై ఇందిరమ్మ కమిటీ కన్వీనర్ గా పనిచేస్తున్న వార్డ్ ఆఫీసర్



రాజు నీ ప్రశ్నించగా 17వ వార్డు కౌన్సిలర్ మరియు చైర్మన్ అయినటువంటి కొత్తపల్లి రాధా గారి భర్త వేణు తన ఇష్టరీతిగా తనకు అనుకూలమైన వారికి సర్వే నిర్వహింపజేసి నిజమైన లబ్ధిదారులను ప్రభుత్వానికి దూరం చేస్తూ అగాధం సృష్టించే విధంగా ప్రవర్తిస్తున్నాడని అన్నారు. ఇలాంటి అధికారులు ఒంటెద్దు పోకడల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అదేవిధంగా నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ ఫలాలు అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇట్టి విషయాన్ని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ గారి దృష్టికి తీసుకు వెళ్తానని, ఇకనైనా ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్న వార్డ్ ఆఫీసర్ రాజు తన వైఖరిని మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తానని హెచ్చరించడం జరిగింది. అంతేకాకుండా ఈ సర్వే జరుగుతున్న క్రమంలో సర్వే సులువుగా జరగడానికి కమిటీ సభ్యులందరికీ దరఖాస్తుదారుల యొక్క వివరాలను అందించాలని పత్రిక ముఖంగా జిల్లా కలెక్టర్ గారిని మరియు సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ గారిని కోరడం జరిగింది. ఈ సందర్భంగా సర్వే కార్యక్రమంలో మరికొందరు దరఖాస్తుదారుల వివరాలు మున్సిపల్ అధికారుల ఆప్ లో లేకపోవడాన్ని వారు గమనించి ఈ సర్వే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలంటే ఇట్టి దరఖాస్తుదారుల వివరాలు కమిటీ సభ్యులతోపాటు స్థానిక కాంగ్రెస్ నాయకులకు కూడా అందుబాటులోకి ఇవ్వాలని అభిప్రాయపడ్డారు.

# దళిత జాతి ఉసురు తగులుతుంది సిఎం కు ..

**-రెండవ విడత దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలి.......**
**-దళిత బంధు సాధన సమితి నాయకులు పల్లెపంగు నాగరాజు**



**మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల,**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దళిత బంధు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోగిల మహేష్ మరియు రాష్ట్ర కన్వీనర్ చిట్టిమల్ల సమ్మయ్య అదేశగానుసారం,దళిత పక్షపాతి అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వ%శీ%,గత ప్రభుత్వంలొ ఎన్నికల ముందు అధికారులచే ఎంపిక కాబడి నిధులు అకౌంట్లో పడిన తరువాత,ఎన్నికల కోడ్ కారణముగా నిధులు డ్రా చేసుకోలేక పోయాము. కాబట్టి,16 తెదీ నుండి జరగబోయే అసబ్లీ సమావేశాలలో,గత ప్రభుత్వం అధికారులచే ఎంపిక చేయబడ్డ రెండో విడత దళిత బందు లబ్ధిదారుల ఖాతాలొ, నిదులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు,ప్రత్తి యొక్క ఎమ్మెల్యే ,మంత్రులు శాసన సభ సాక్షిగా గళ మెత్తాలని కోరారు.ఈ విదంగా చేయకపోతే దళిత జాతి ఉసురు తగులుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ యొక్క కార్యక్రమములో లకుమల్ల రవీందర్,నందిపాటి గురువయ్య,ఇంజమూరి రాములు,లంకెపెల్లి నాగార్జున, ఇంజమూరి రాజేష్,మిడటపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

